వసంత మాటలు విన్నాక నాకు చాలా ఆశ్చర్యమైపోయింది. వారంరోజులుగా పిచ్చిపిచ్చిగా ప్రవర్తించినందుకు సిగ్గుపడిపోయాను. పెద్ద మేధావిననుకునేవాడిని ఇన్నాళ్లూ పసిపిల్లవాడిలా అయిపోయాను. ఏం చేయాలో తోచలేదు. అందుకే ... పడకకుర్చీలో కూర్చున్నవాడిని లేచి వంగి ఆమె పాదాలను ముద్దుపెట్టుకున్నాను. నిజం ! నమ్మరు ! ఈ వారం రోజులుగా నాలో కదిలిన ఆలోచనలు విన్నా నవ్వుతారు !



# ఆనందమే అందం

ఫణిహారం వల్లభాచార్య

వసంతని మొదటిసారి యూనివర్సిటీ కాంపస్‌లో చూశాను రెండేళ్ల క్రితం. ఇద్దరమూ ఫిలాసఫీ వాళ్లమే. ఆమె ఎం.ఏ.లో చేరడానికి వచ్చినప్పుడు నేను పి.హెచ్‌డి. చేస్తున్నాను. యూనివర్సిటీలో పరిచయాలు ఎంతసేపు?

వసంత చాలా అందంగా ఉంటుంది. ఆమె నడుస్తుంటే గాలికి ఊగుతున్న పూలతీగెలా ఉంటుంది. వేసవికాలంలో ఉన్నట్టుండి చల్లని గాలి తెర వీచినట్లు ఉంటుంది. వెన్నెల్లో మల్లెపూల పరిమళం కలిసిన నిశాగంధంలా ఉంటుంది. అమావాస్యనాడు ఆకాశాన్నంతా సాయంత్రం నుంచీ దుప్పటిలో దాచేసి అర్ధరాత్రి హఠాత్తుగా దాన్ని తీసేసి చూపిస్తే ... ఒక్కసారిగా గుత్తులు గుత్తులుగా ఉన్న నక్షత్రాలు చూసి మాటా పలుకూ లేకుండా అయిపోతామే ... అలా ఉంటుంది ఆమె కనబడగానే ! ఇంకా ... ఇంకా ఎలానో ఉంటుంది. నేను చెప్పలేను. ఆమె కళ్లలోని జ్ఞానదాహావ్నీ, ప్రతిభా వైద్యుతాగ్నీ చూసి నిశ్చేష్టుణ్నే అయిపోయాను. చూడగానే అనుకున్నాను ఇలాంటి అమ్మాయి నా భార్య కావాలని !

అదే నిజమైతే నన్నని గాలికి ఎగిరి వచ్చిన గులాబీ రేకు పెదవులపై వాలినట్లూ, సముద్రమంత సిగ్గుతో వచ్చి చేతులలో ఒదిగిపోయి గుండెలమీద పూలజల్లులా కెరటాలు విరిసిపోయినట్లూ, చందనవూ, అమృతవూ కలిసి వర్షిస్తున్నట్లూ, ఆకాశమంత వరచుకున్న నీలరాగం చేతికి చిక్కినట్లూ ... ఇంకా ... ఇంకా ... ఎంతో ... ఊహూం ... ఇదీ చెప్పలేను ... అలా ఉంటుంది జీవితం అనుకున్నాను.

అంతటి అందాన్ని అణువణువునా నా 'స్వంతం' చేసుకోవాలనుకున్నాను.

ఆమె పాపిటలో, కళ్లలో, ముఖంలో, పెదవులలో ... పాదాలలో, పద నఖ కాంతిలో ప్రవహించే సౌందర్య లహరిని పూర్తిగా నా 'స్వంతం' చేసుకోవాలనుకున్నాను.

నిజానికి నేను చాలా మంచివాడ్ని. అంటే అమ్మాయిలను ఏడిపించడవూ, అల్లరి చిల్లరగా తిరగడవూ అలాటి వేవీ లేవు. మా ప్రొఫెసర్లందరికీ నేనంటే ఇష్టవూ, గౌరవమూను. మొత్తంమీద నా పి.హెచ్‌డి. అయిపోయింది. అప్పుడు వసంత ఫైనలియర్ పరీక్షలు రాస్తోంది. అవి అయిపోగానే పెద్ద ఇబ్బందులు ఏవీ లేకుండానే మా పెళ్లి అయిపోయింది.

సరిగ్గా వారం కిందట అయింది పెళ్లి. అప్పటినుంచీ నాలో ఏదో అసంతృప్తి, ఆవేదనా! వసంత అడిగింది - "ఏమైంది వాసూ? ఎందుకలా ఉన్నావ్?" అని. మొదట ఏదో చెప్పినా, విసుక్కున్నాను కూడా తరువాత. ఆమె ఆశ్చర్యపోయింది. ఈ రెండేళ్లలో ఎవరిమీదా నేను విసుక్కోవడం ఆమె చూడలేదు. నిజానికి నాకు విసుగూ, కోపవూ తెలియవు చిన్నప్పటినుంచీ!

కానీ ... ఎలా చెప్పటం నా విసుగుకి కారణం? అదీ రెండేళ్లుగా ఇద్దరవూ తపస్సు చేసి చేసుకున్న పెళ్లి ... అయి వారం రోజులు కూడా కాకుండానే "నా అసంతృప్తి ఇదీ" అని ఎలా చెప్పడం? అయినా ఇలా జరిగిందేవిఁటి? అన్నీ నే ననుకున్నట్టే అయ్యాయి కదా! వసంతని పెళ్లి చేసుకున్నాను కదా! అంతటి 'అందం' నా 'స్వంతం' అయింది కదా! అవునా? ఆ 'అందం' నా 'స్వంతం' అయిందా? ఇక్కడే ఏదో తెలియని మెలిక పడిపోయింది. నా ఊహకీ, తర్కానికీ, చదువుకీ అందడంలే దది. తొలిరేయి నుండీ వేధిస్తూనే ఉంది నన్ను. ఏవీఁ తోచడంలేదు.

ఆ రోజు... వసంత... నన్ని గాలికి ఎగిరి వచ్చిన గులాబీ రేకు పెదవుల మీద వాలినట్లూ, సముద్రమంత సిగ్గుతో వచ్చి చేతుల్లో వాలినట్లూ ఒదిగిపోయింది. చందనవూ, అమృతవూ కలిసి వర్షించినట్లూ ఉంది. కానీ ... కానీ ... ఆకాశమంత వరచుకున్న నీల రాగం మాత్రం నాచేతికి అందలేదు! ఆమె పాపిటలో, కళ్లలో, ముఖంలో, పెదవులలో ... పాదాలలో - పద నఖ కాంతిలో ప్రవహిస్తున్న సౌందర్యలహరిని బంధించలేకపోయాను! అందం మాత్రం అందకుండా శరీరం మిగిలింది నా చేతుల్లో!

అప్పుడే ... ఆ అలసటలో నుంచే ... నా చదువు రెప్పలు విప్పింది!

"అందం అంటే ఏమిటి? అది శరీరంలో ఉంటుందా? అయితే శరీరం చేతికి చిక్కినప్పుడు ఆ అందం ఎందుకు అందడంలేదూ? అందానికి ఆకారం లేదా? ఆకారానికే అందం ఉందా? మనం అనుభవిస్తున్నది అందాన్నా? ఆకారాన్నా? ఎలా అందాన్ని అందుకోవడం?" అర్థం కావడంలేదు నాకు. వారంరోజులుగా ఇదే ప్రశ్న! ఏవీఁ తోచనప్పుడు - నా చదువూ, 'ఫిలాసఫీ అండ్ ఈస్థటిక్స్' సిద్ధాంత వ్యాసంతో సంపాదించుకున్న పి.హెచ్‌డి. పనిచేయడం లే దిక్కడ. వేదాంతానికి పోతే ..."శరీరం నశించిపోతుంది. అది అశాశ్వతం" అంటోంది. "శరీరంతోపాటు అందవూ పోతుంది కదా? ఆమాటకొస్తే వృద్ధాప్యంలో ఈ అందం నిలబడదు కదా? ఈ సౌందర్య లహరిని శాశ్వతం చేయడం ఎలా?" సమాధానం దొరకడంలేదు.

చివరికి ... వసంత కూడా ఫిలాసఫీ చదివింది కదా ... ఆ మునుగు వేసుకుని చర్చ మొదలేశాను. మంచంమీద కూచుని ఒళ్లో తలగడమీద మోచేతులు ఆన్చి, అరచేతిలో గడ్డం అమర్చి, కాళ్లు మెల్లిగా ఊపుతూ వింది. నా ప్రశ్నలన్నీ పూర్తయ్యేసరికి వసంత పెదవులమీదా కార్తీక మాసపు చల్లని వెన్నెలలాటి చిరునవ్వు మొలిచింది.

"వాసూ! ఇదేనా నీ చిరాకు? దీనికేనా వారంరోజుల నుంచీ అలా అయిపోయావ్?" అంది వసంత. ఈ ప్రశ్నలకి సమాధానం కనుక్కోవడమే జీవిత పరమార్థంగా వారంరోజుల నుంచీ అతలాకుతలమైపోతున్న నేను నివ్వెరపోయాను ఆమె అంత తేలికగా మాట్లాడగానే.

"వాసూ! నిన్ను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. చర్చ అన్నావు కదా? కోపం తెచ్చుకోకుండా ... కేవలం ఇద్దరు విద్యార్థులులా మాట్లాడుకుందాం. జవాబు చెబుతావా?"

అడగమన్నాను. కొంచెం తటపటాయించినట్లు కనిపించింది. "పరవాలేదు, కానీ!" అన్నాను.

"వాసూ! ఏవఁనుకోకు. మీ అమ్మగారు ఈ వయసులో కూడా అందంగా ఉంటారు. నీకూ ఆవిడ పోలికే వచ్చింది. కానీ మీ నాన్నగారు ... నిజం చెప్పాలంటే ... కోపం తెచ్చుకోకూడదు మరి. కోతిలా ఉంటారు! నీకు అలా అనిపించిందా ఎప్పుడైనా? 'మా నాన్న అందవికారంగా ఉంటాడు' అని అనుకున్నావా ఎప్పుడైనా?"

నాకు కోపం వచ్చిన మాట నిజం. కానీ, ఇది చర్చ - 'లేదు' అన్నాను.

"ఎందుకు?"

"ఎందుకేవిటి? ఆయన మా నాన్న. ఆయన అందంగా ఉన్నాడా, లేదా అన్నది నే నెప్పుడూ ఆలోచించనేలేదు. అయినా ఆయనంటే నాకు చాలా ఇష్టం."

"దేనికి?"

"చిన్నప్పటినుంచీ నన్ను అలా పెంచా డాయన. నా బతుకుని తీర్చిదిద్దినది ఆయనే. మా బంధువులూ, ఆయన స్నేహితులూ ఆయనలోని మేధావిని గుర్తించలేదు. ఆయన నాకు అందవికారిగా ఎప్పుడూ కనిపించలేదు."

"పోనీ, మీ అమ్మగారు అందంగా ఉంటారని అనుకున్నావా ఎప్పుడైనా?"

"ఏమో! అందం సంగతి జ్ఞాపకంలేదు. కానీ మా అమ్మ దగ్గర ఉంటే పండు వెన్నెల్లో గోదావరి ఒడ్డున కూచున్నట్లు ఉంటుంది. ఏదో అవ్యక్త మాధుర్యవూ, అహ్లాదవూను. అంతే!"

"మరి మీ అక్కగారూ?"

"అమరావతి దగ్గర కృష్ణానదిని చూశావా?"

"లేదు. ఏం?"

"మా అక్కను చూడు - అలాగే ఉంటుంది."

"మరి మొదటిసారి నన్ను చూసినప్పుడు ఏవఁనుకున్నావు?"

చెప్పాను నేను.

"తేడా కనిపెట్టావా వాసూ? తండ్రి, తల్లి, అక్క, చెల్లెలు - వీళ్ల అందాన్ని చూసినప్పుడు నీకు కలిగింది ఆహ్లాదం. దానిలో ప్రశ్నలు లేవు. అనుమానాలు లేవు. సమస్యలు లేవు. అందం కాదు అక్కడ ప్రధానం. వాళ్ల అనురాగవూ, ఆప్యాయతాను. మరి మన దగ్గరకి వచ్చినప్పుడు ఈ అందం నీ 'స్వంతం' కావాలనుకున్నావు. అంటే .. ఇది 'పొసెసివ్‌నెస్'. దాన్ని నువ్వు ఆక్రమించాలి. ఆధిపత్యం సాగించాలి దానిమీద నువ్వు. అదీ తేడా."

"అర్థం కాలేదు." నిజాయితీగా ఒప్పేసుకున్నాను.

"వాసూ! ఇద్దరవూ ఫిలాసఫీనే చదువుకున్నాం. అంటే తత్వశాస్త్రంలోని సిద్ధాంతాలు తెలుసుకున్నాం. 'ప్రపంచం, జీవి శాశ్వతాలు కావు' - ఇలాటివన్నీ విన్నాం, చదివాం, పరీక్షలో రాశాం. కానీ, ఇవన్నీ ఈ దేశంలో తత్వాలు పాడుకుంటూ బిచ్చం అడుక్కునేవాళ్లకీ తెలుసు. వాడికీ, మనకీ తేడా ఏవిటంటే వాడు చాలా తేలికైన, అందరికీ అర్థమైన భాషలో వాటిని పాడతాడు. భజన బృందాలూ, హరిదాసులూ చేసే పనీ అదే. మరి మనం క్లిష్టమైన సాంకేతిక పదాలతో, అన్వయాలతో, తర్కంతో మనకే .. ఒక్కోసారి అర్థంకాని భాషలో అదే మాట్లాడతాం. అలా మాట్లాడడమే మనకి ఇష్టం కూడాను. మనకన్నా ఆ బిచ్చగాళ్ల బృందవూ, హరిదాసుల

## నాటకాల రాయుడు !

అర్జెంటీనాలో ఓ వ్యాపారి జువాన్ పోటో మచ్ (నాటకాల రాయుడు అంటేనే సరిపో తుంది) ఒక విల్లు రాశాడు. అందులో ఇలా ఉంది – "నాకు నాటకాలన్నా, నాటకరంగ మన్నా చాలా ఇష్టం. స్టేజీ మీద జరిగే కార్య క్రమాల్లో పాల్గొనాలనీ, నాటకాల్లో నటించా లనీ నే నెంతో ఉవ్విళ్లూరుతుంటాను. నేను 2 లక్షల పెసోస్ (ఆ దేశపు ధనం)లను ఒక ఫండుగా ఏర్పాటు చేశాను. ప్రతీ సంవ త్సరం ఈ నిధి నుంచి ప్రతిభ గల నాటక రంగంలోని నటీ నటులకు బహుమతులు ఇవ్వాలి. అయితే నా కొక కోరిక ఉంది. నా పుర్రెను జాగ్రత్త చేసి 'హామ్లెట్' నాటకంలో పుర్రెగా ఉపయోగించాలి!

ఇది కదా గుమ్మడికాయంత వెర్రంటే. (వేప కాయ మరీ చిన్నది కనుక)

సేకరణ: కొడిమెల శ్రీరామమూర్తి

కూటవూ, భజన బృందవూ చాలా గొప్ప పనిచేస్తున్నాయి."

"దానికీ, దీనికీ ఏమిటి సంబంధం?"

"ఉంది. మనందరికీ అంతో ఇంతో వేదాంతం చిన్నప్పటినుంచీ తెలును. ఏదైనా 'చెడు' జరిగితే 'కర్మ', మంచి జరిగితే 'అదృష్టవూ' ... ఇలా పెరిగాం మనం. దానికితోడు మనిద్దరవూ ఫిలాసఫీ కూడా చదివాం. సూత్రాలు తెలిశాయి కానీ, వాటి అన్వయం ... జీవితంలో ఆ సూత్రాల అప్లికేషన్ ... తెలియటంలేదు. అదీ సమస్య!"

"అంటే?"

"వానూ! నువ్వూ నేనూ బెంగుళూరు సెమినార్‌కి వెళ్లాం. అప్పుడు బస్సు కిటికీలోనుంచి కింద ఉన్న అబ్బాయితో మాట్లాడిన అమ్మాయి గుర్తుందా?"

"ఉంది."

"ఆ అమ్మాయి ముఖంలో కళ్లూ, ముక్కూ, పెదవులూ, నుదురూ, గడ్డమూ ఏవీ పొంతన లేకుండా ఉన్నాయి. నిజంగా ఆమె అనాకారి. ఆ అమ్మాయి కిటికీలోనుంచి ఒంగి కింద ఉన్న అబ్బాయితో మాట్లాడుతోంది. ఆ అబ్బాయి ఏమన్నాడో మనకి వినబడలేదు. కానీ ఆ అమ్మాయి కళ్లలో చిరుకోపం, చిలిపిగా నవ్వుతున్న పెదవులు, ఆ కోపాన్ని నటిస్తూ ముడిచిన కనుబొమలూ, "ఛీ! ఫో!" అంటూ ప్రేమగా కసురుకుంది. ఆ క్షణంలో మన చుట్టూ, బస్సునిండా ఇంద్రధనుస్సు విరిసిందని నువ్వే అన్నావు తర్వాత. అంత అనాకారి అమ్మాయిలో ఒక్క భంగిమలో అంత అందం ఎలా వచ్చిందని ఆశ్చర్యపోయావు. ఎలా వచ్చిందంటావ్ ఆ అందం?"

"అదే ఇప్పటికీ అర్థం కాలేదు నాకు."

"నే చెప్పనా? ఆ అమ్మాయి, అబ్బాయిల మధ్య అనుబంధంలోనుంచి మొలుచుకుని వచ్చింది ఆ అందం. భవిష్యత్తులో వారి నవజీవనపు మాధుర్యంలోంచి పెరిగిపోయిం దది. అంటే 'అందం' ఆకారంలో లేదు వానూ! ఊహలో ఉంది. నిజమైన అనుబంధంలో ఉంది. అది అనుభవానికి అందదు - అనురాగానికి తప్ప. బాంధవ్యం - రిలేషన్‌షిప్ - స్వచ్ఛమైన, ఏ




మునుగులూ, తొడుగులూ లేని బాంధవ్యంలో ఆ సౌందర్యం వెల్లివిరుస్తుంది. నువ్వు నన్ను గురించి చేసిన ఊహలో, మన జీవిత సాహచర్యం గురించి భావించిన మాధుర్యంలో ఉంది ఆ సౌందర్యం! 'దాన్ని శాశ్వతం చేసుకోవడం ఎలా?' అన్నావు నువ్వు. సాహచర్యంలో మాధుర్యాన్ని బతికించుకున్నంత కాలవూ అది ఉంటుంది. దానిలో ఎలాటి మునుగులు పడినా తెరమరుగైపోతుంది. అందం చేతికి అందేది కాదు వానూ! జీవితంలో ప్రతిఫలించేది. అద్దంలాంటిది ... నువ్వు ఎలా ఉంటే అలాగే చూపిస్తుంది అద్దం. అందవూ అంతే!"

"జీవితమే శాశ్వతం కానప్పుడు అందం శాశ్వతం ఎలా అవుతుంది?"

"జీవితం శాశ్వతమే వానూ! అశాశ్వతం కాదు. అ దో ప్రవాహం. మనం మన వ్యక్తిగత జీవితాలను స్కేలుగా తీసుకుని జీవితాన్ని కొలవడం తప్పు! మనం జీవితం అనే మహాప్రవాహంలో ప్రవేశించి జలకాలాడి వెళ్లిపోతాం. మనం దాన్ని ఎంత పరిమళభరితం చేస్తున్నాము, ఎంత సౌందర్యవంతం చేస్తున్నామన్నదే ప్రశ్న. జీవితం అనే మహాగ్రంథంలో మన తాత ముత్తాతలు ఎన్నో విలువైన, అందమైన పుటలను చేర్చి తప్పుకున్నారు. రేపు మన తల్లిదండ్రులూ అంతే. తరువాత మనం ఆ మహాకావ్యాన్ని మన జీవన సౌందర్యానుభవంతో సౌందర్యవంతమూ, రాగరంజితమూ చేస్తామా, మన గురించి మనం ఏర్పరచుకున్న భావ చిత్రాలతో ... ఇమేజెస్‌తో ... వికృతం చేస్తామా అన్నది నిర్ణయించుకోవాలి వానూ! మనం 'జీవన మహాకావ్యాన్ని సౌందర్యవంతం చేసి మన పిల్లలకి అందించాలి. వాళ్లు వాళ్ల పిల్లలకీ. అలా పెంచాలి మనం వాళ్లని. కనక జీవితం అనే మౌలికతత్వం శాశ్వతం, సౌందర్యవూ శాశ్వతం. దానికి మన అనుభవ దానం కంట్రిబ్యూషన్ ... ఎంత అన్నది ప్రశ్న సమస్య."

ఆమె కళ్లల్లో నేను తొలి రోజున చూసిన ప్రతిభా వైద్యుతాగ్ని మెరుస్తోంది.

"ఒక్క మా టడగనా వసంతా!"

"ఏమిటి?"

"ఆడవాళ్లు ఇంత లోతుగా ఎలా ఆలోచించగలరు?"

నవ్వేసింది వసంత. "వానూ! అందరికీ ప్రపంచాన్ని పరిచయం చేసే అమ్మ ఆడదే. మగవాడు తన జీవితం గురించి, తన చుట్టూ అల్లుకున్న వాళ్ల జీవితాల గురించే ఆలోచిస్తాడు. ఆడది అసలు సిసలు 'జీవితం' గురించి ఆలోచిస్తుంది. అందుకే ప్రపంచానికి ఆడదే ఆదిగురువు" అంది.

వసంత మాటలు విన్నాక నాకు చాలా ఆశ్చర్యమైపోయింది. ఏం చెయ్యాలో తోచలేదు. అందుకే ... పడక్కుర్చీలోంచి లేచి వంగి ఆమె పాదాలను ముద్దుపెట్టుకున్నాను! వసువు రాసిన పాదాల సౌందర్యం నన్ను మాధుర్య ప్రవాహంలో విలీనం చేసుకుంది!

# హాలీవుడ్ నటుడిపై అభినేత్రుల వ్యామోహం!



హాలీవుడ్ నటుడు వారెన్ బెట్టీ ఒకే ఒక చిత్రంతో ప్రపంచ ప్రఖ్యాతి చెందాడు. ఆ చిత్రం పేరు 'షాంపూ.' ఆ చిత్రంలో ప్రధాన పాత్ర అయిన హెయిర్ డ్రెస్సర్ జార్జి పాత్రలో వారెన్ నటించాడు. అందమైన అతివల జట్టును గంటల తరబడి అనేక ఆకృతులలో అలంక రించి ఆ వెనుక వారితో ప్రేమా యణం సాగించే పాత్రలో నటించ గానే, వారెన్ ఒక్కసారిగా నంబర్ వన్ స్థానానికి ఎదిగాడు. జూలీ క్రిస్టీ అతని సరసన కథానాయికగా నటిం చింది.

అంతే, ఆ పైన హాలీవుడ్‌లోని ప్రముఖ అభినేత్రులు జీన్ సీబర్గ్, లెస్లీ కారన్, బ్రిగేట్ బార్డట్, జీన్ కొలిన్స్, నటాలియా ఉడ్, కాండిస్ బెర్గెన్, గోల్డీహాన్, మైఖెల్లి ఫిలిప్, డయానా కాటన్, జూలీక్రిస్టీ అత నిపై అంతులేని వ్యామోహం పెంచుకున్నారు. అతని సన్నిధే తమ పెన్నిధిగా భావించారు.

వారెన్‌తో మొట్టమొదటిగా ప్రేమాయణం సాగించిన అభినేత్రి జూన్ కొల్లిన్స్. కొల్లిన్స్ అతన్ని మొదటిసారిగా ఒక హాలీవుడ్ రెస్టా రెంట్‌లో కలుసుకుంది. "కొన్ని నెల లపాటు అతనితో ఎంతో ఆనందాన్ని పొందాను. ఫలితంగా గర్భవతి నైనాను. మా ఇద్దరి భవిష్యత్తుకు అది ప్రతిబంధకం కనుక వారెన్ నన్ను ఒప్పించి గర్భస్రావం చేయిం చాడు. తరువాత ఇద్దరు పెళ్లి చేసు కున్నాము. రెండు సంవత్సరాల తరువాత ఒక చిత్రంలో నేను నటిం చటానికి వీల్లేదని వారెన్ ఆంక్ష విధిం చాడు. అయితే అతన్నుంచి విడి పోయి ఆ చిత్రంలో నేను నటిం చాను" అంటుంది జూన్ కొల్లిన్స్.

తన వెంటపడిన అభినేత్రి జూలి క్రిస్టీ, అభినేత్రి, గాయకురాలు మైఖెల్లి ఫిలిప్‌లకు సైతం ఇటువంటి చేదు అనుభవాలనే మిగిల్చి వారెన్ వారి నుంచి విడిపోయాడు.

వారెన్ సోదరి షెర్లీ మెక్లిన్ "వారెన్ వివాహం చేసుకుంటాడని నేను భావించటంలేదు. చొక్కాలు మార్చినట్లు అమ్మాయిలను మార్చటం మీదే అతనికి మోజు ఎక్కువ" అంటుంది.

సేకరణ: అట్లూరి శరత్‌బాబు